మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 30.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 326 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ'లో..



కొవిషీల్డ్‌తో సైడ్ఎఫెక్ట్స్ నిజమే

తొలిసారి అంగీకరించిన ఆస్ట్రాజెనెకా

› 10

మంగళవారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-36. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి ఉదయం 7-05 వరకు, తదుపరి సప్తమి తెల్లవారుజామున 5-46 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ తెల్లవారుజామున 4-10 వరకు. వర్జ్యం: పగలు 12-32 నుంచి పగలు 2-06 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-58 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-23 నుంచి ఉదయం 9-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-04 నుంచి రాత్రి 11-49 వరకు. అమృతకాలం: రాత్రి 9-53 నుంచి రాత్రి 11-26 వరకు.





## ప్రజల వెతలు విన్న గులాబీ అధినేత

ఖమ్మం రోడ్‌షో కోసం వెళ్తూ మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ వద్ద కేసీఆర్ కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, మహిళలతో మాట్లాడిన కేసీఆర్ 'రైతుబంధు వచ్చిందా' అని అడిగారు. 'నాకు మూడెకరాలున్నాయి. రెండెకరాలల్ల వరి వేస్తే నీళ్లు రాక ఎకరం ఎండిపోయింది. కాల్వలో వారం రోజులే నీళ్లిచ్చిండ్రు. మార్చి మధ్యలనే ఆపడంతో పొలం ఎండిపోయింది' అని గుగులోత్ జ్యోతి ఆవేదన వ్యక్తంచేసింది.

ఎన్టీఆర్ వచ్చాకే రాష్ట్రంలో నిజమైన సంక్షేమం ప్రారంభమైంది. ఆ పుణ్యాత్ముడు పెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం ద్వారానే పేదలకు పట్టెడన్నం దొరికింది. ఎవరు అవునన్నా కాదన్నా ఇది చరిత్ర. తుడిచేస్తే పోయేది కాదు. ఆ మహనీయుడు వచ్చిన తర్వాతే పేదసాదలకు బుక్కెడు బువ్వ దొరికింది. తెలంగాణ వచ్చాక ఎన్టీఆర్‌ను మించిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసింది. - కేసీఆర్

# మన ఓట్లు, సీట్లు కావాలి.. మన ఇక్కట్లు పట్టవా?

# ఈ దద్దమ్మలు మనకెందుకు?

- కేంద్రంలో సంకీర్ణం.. బీజేపీకి 200 సీట్లు దాటవు
- రాష్ట్రంలో 12 సీట్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- తులం బంగారం తుస్సు.. అడిగితే కాంగ్రెస్ కస్సు
- గ్యారెంటీలపై ఎన్ని ఒట్లు పెట్టుకుంటవ్ రేవంత్?
- హరీశ్ సవాల్‌కు సీఎం ఎందుకు స్పందించలే? › 2
- ఆయన భట్టి విక్రమార్క కాదు.. వట్టి విక్రమార్క
- సాగు-నీటి మంత్రులున్నా.. కాల్వల్లో నీళ్లేవి: కేసీఆర్

# దళిత జాతికి వెలకట్టి!

- దళితులను కించపరిచిన కాంగ్రెస్ నేత
- ఓట్లు అమ్ముకోవద్దని చెప్పేందుకు సొంత సామాజికవర్గంపైనే అభ్యంతరకర వ్యాఖ్యలు
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదరుడి నిర్వాకం
- దళితుల సభలోనే వారి కులంపై నింద
- అడ్డూఅదుపూ లేని నేతల నోటి దురుసు
- రైతులను చెప్పుతో కొట్టాలన్న కోమటిరెడ్డి
- నేతన్నలను కండోమ్‌లు అమ్ముకొమ్మన్న కేకే
- బీసీలను అవమానించిన చేవెళ్ల కాంగ్రెస్ నేత

## రోజుకో దుర్మార్గం



కవ్వంపల్లి ప్రకాశ్

తిమ్మాపూర్, ఏప్రిల్ 29: తల్లికి కులం లేదు. తల్లి పాలకు మతం లేదు. తల్లికి పదవులతో పని లేదు. రాజకీయం అంతకంటే అక్కర్లేదు. కానీ తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడం అలవాటైన కొందరికి అధికారం చేజిక్కితే, తల్లీ, చెల్లీ, భార్య ఎవరూ గుర్తుండరేమో! ఓట్లు, సీట్లు మాత్రమే కండ్ల ముందు కనపడుతున్నప్పుడు, ఏది సభ్యతో, ఏది అసభ్యతో అర్థం కాదు. పేగులు మెడలో వేసుకుని తిరుగుతామనే వారి అనుయాయులకు తల్లి పేగు బంధం విలువ ఎట్ల తెలుస్తుంది? తానీ కులంలో పుట్టాలని ఎవరూ ఎంచుకుని పుట్టరు. కులమే అధికార సోపానమని భావించేవారు, కులమే కక్ష సాధింపునకు ఆయుధమని నమ్మేవారు, కులాన్ని బట్టి గుణాన్ని ఆపాదించే దుర్మార్గులు రాజ్యమేలుతున్నప్పుడు.. కులం శాపం కాక మరేమవుతుంది. సరిగ్గా అదే జరిగింది. అధికారం తలకెక్కింది. తరతరాలుగా సామాజిక వివక్ష అనే శాపంతో సతమతమవుతున్న దళిత సోదరుల పట్ల, వారి జీవిత భాగస్వాముల పట్ల కాంగ్రెస్‌కు చెందిన ఒక నాయకుడు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అభ్యంతరం అనేకన్నా దళిత › 3వ పేజీలో

**రైతుబంధు డబ్బులు పడలేదన్న వారిని చెప్పుతో కొట్టండి.**

– రైతుబంధు గురించి రైతులు అడుగుతున్నారన్న ప్రశ్నకు సమాధానంగా మంత్రి కోమటిరెడ్డి (జనవరి 23, 2024)

**బతుకమ్మ చీరలతో ఆరేండ్లు మీరంతా దొబ్బి తిన్నరు. ఇంకేం ఆర్డర్లు కావాలె? పాపడాలు, నిరోధ్‌లు అమ్ముతున్నరా?**

–ఉపాధి కోల్పోయామన్న సిరిసిల్ల నేతకార్మికులను ఉద్దేశించి కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి (మార్చి4, 2024)

**బీసీలకు దమ్ము, ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే.. చేవెళ్ల ఎంపీగా బీసీ అభ్యర్థిని గెలిపించి చూపెట్టుండ్రి. మీరు ఓట్లకు, బూట్లకు ఆశ పడకపోతే.. మీకు నిజాయితీ ఉంటే ఓ బీసీని గెలిపించుకోండి.**

– చేవెళ్ల కాంగ్రెస్ నాయకుడు మోహన్‌రెడ్డి (ఏప్రిల్ 12, 2024)



ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డిలను కాంగ్రెస్ హామీలపై నిలదీస్తున్న గన్నారం గ్రామస్థులు

# హామీలపై నిలదీత

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు ప్రజల నుంచి నిరసన
- ఆరు గ్యారెంటీలు, రుణమాఫీపై ప్రశ్నల వర్షం › 6
- హామీలు తీర్చకుండా గ్రామాలకు రావొద్దని హెచ్చరిక
- రుణమాఫీ చేయకుంటే సీఎంవో ముందు ధర్నా చేస్తా
- మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రకటన

# నీళ్లు, కరెంటు కోతలకు సాక్ష్యం ఓయూ

- యూనివర్సిటీ హాస్టళ్లు ఖాళీ చేసేయండి
- నీళ్లు, కరెంటు లేవు.. నెల రోజులు సెలవు
- విద్యార్థులకు చీఫ్ వార్డెన్ నోటీసులు
- కేసీఆర్ ట్వీట్.. యంత్రాంగం ఉరుకులు
- చీఫ్ వార్డెన్‌కు రిజిస్ట్రార్ షోకాజ్ నోటీసు
- నీటి కొరత అవాస్తవమన్న డిప్యూటీ సీఎం
- రెండ్రోజుల క్రితమే నీటి కోసం ఆందోళన



నీటికొరత తీర్చాలంటూ రెండురోజుల క్రితం క్యాంపస్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థులు

హైదరాబాద్/సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ)/ఉస్మానియా యూనివర్సిటీ: వందేండ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నడూ లేని దయనీయ పరిస్థితి నెలకొన్నది. 'విద్యార్థులకు నీళ్లు ఇవ్వలేం.. విద్యుత్తు సరఫరా చేయలేం.. వెంటనే హాస్టళ్లు ఖాళీ చేసి వెళ్లిపోండి..' అంటూ విద్యార్థులకు చీఫ్ వార్డెన్ నోటీసు జారీచేశారు. నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేసే ఉంటాయని నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసు › 11వ పేజీలో

## పదో తరగతి ఫలితాలు నేడే

ఉదయం 11 గంటలకు రిజల్ట్ విడుదల › 11

నీట్ పీజీ ఇంటర్న్‌షిప్ కటాఫ్ తేదీ పొడిగింపునకు సుప్రీం నో › 10




# వెదిరె.. రాత చెదిరె!

## వరదాయిని కాళేశ్వరం.. మాట మరిచిపోయిన శ్రీరామ్

ఆయన పేరు వెదిరె శ్రీరామ్.. బీజేపీకి సంబంధించిన నాయకుడు. సాగునీటి రంగ నిపుణుడిగా ఆ పార్టీ నేతలు ఆయన గురించి చెప్తుంటారు. రాజస్థాన్‌లో జల సంరక్షణ చేసినట్టుగా ఆయన ప్రచారం పొందారు. దాని ఆధారంగా కేంద్ర జల్‌శక్తి సలహాదారు పదవిని పట్టుకున్నారు. నదుల అనుసంధానం గురించి ఆయన అప్పుడప్పుడూ భాషణ ఇస్తుంటారు. తెలంగాణకు అన్యాయం చేసే రివర్ లింక్ ప్రతిపాదన, ఇచ్చంపల్లి దగ్గర బరాజ్ కట్టి తమిళనాడుకు గోదావరి నీటిని తరలించుకుపోవాలనే మోదీ ప్రభుత్వ ఎత్తుగడ, ఒత్తిడి వెనుక బ్రెయిన్ వెదిరె శ్రీరామ్‌దే అని సాగునీటిరంగ నిపుణులు అంటుంటారు. అటువంటి వెదిరె శ్రీరామ్. తాజాగా కాళేశ్వరం కహానీ అంటూ అంధజ్యోతి పత్రికలో వ్యాస పరంపర మొదలుపెట్టారు. ఇచ్చంపల్లికి మార్గం సుగమం చేసేలా కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపించే తంత్రంలో ఇది భాగమేమో తెల్వదు. అయితే కాళేశ్వరాన్ని తప్పుబట్టే పనికి దిగిన ఇదే వెదిరె శ్రీరామ్ గతంలో ఇదే కాళేశ్వరం ప్రాజెక్టును అద్భుతమని ప్రశంసించారు. అక్కడే కాళేశ్వరం వద్ద భారీ బరాజ్ కట్టడమే బెస్ట్ అని అంగీకరించారు. కాళేశ్వరం డ్యామ్ అవసరమని మహారాష్ట్ర సమావేశంలో ప్రతిపాదించింది కూడా ఈయనే. చిత్రమేమిటంటే ఇప్పుడు ఏ అంధజ్యోతిలో ఆయన వ్యాసాలు రాస్తున్నారో, అదే అంధజ్యోతిలో ఆయన కాళేశ్వరానికి అనుకూలంగా చేసిన వాదనలు కూడా వచ్చాయి. ఆ క్లిప్పింగ్‌లు ఇప్పటికీ శ్రీరామ్ ఫేస్‌బుక్‌లో ఉన్నాయి. ఇప్పుడేమో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు తప్పన్నట్టు, మానవ తప్పిదమన్నట్టు కొత్తరాగం అందుకున్నారు. తెరవెనుక కారణాలు ఢిల్లీ దేవుళ్లకెరుకా? హైదరాబాద్ పాలకులకెరుకా? › 11




**వెదిరె శ్రీరామ్ వాదనలోని డొల్లతనాన్ని ఎండగడుతూ తెలంగాణ సాగునీటి రంగ నిపుణుడు వీ ప్రకాశ్ రాసిన వ్యాసాలు నేటి నుంచి..**

# అన్నపూర్ణ తెలంగాణ

- ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధిరేటులో టాప్
- 11.6 శాతంతో దేశంలోనే అగ్రస్థానం
- జాతీయ సగటు 3.228 శాతం మాత్రమే
- పెద్ద రాష్ట్రాలూ తెలంగాణ వెనుకే › 5



*రైతుబంధు, బీమా ఫలమిది..*
*మిషన్ కాకతీయ ఫలితమిది..*
*కాళేశ్వర జలాల ప్రసాదమిది..*
*24 గంటల కరెంటు ప్రభావమిది..*
*చేన్లలో వరికంకులు మొలిచినయ్..*
*రైతన్న ఇంట్లో సిరులు కురిసినయ్..*
*తెలంగాణ అన్నం గిన్నె అయ్యింది!*
*దేశానికే అన్నపూర్ణగా మారింది!!*




## కాంగ్రెస్, బీజేపీ రిమోట్ బాబు చేతిలో!

- షర్మిలను నడిపిస్తున్నది రేవంత్‌రెడ్డి.. ఆయన వెనుక ఉన్నది చంద్రబాబు నాయుడే
- ఓ టీవీ చానల్‌తో వైఎస్ జగన్



› 6

# సీఎం రేవంత్‌కు 'ఢిల్లీ' సమన్లు

- అమిత్‌షా ఫేక్ వీడియోను షేర్ చేసినందుకు ఢిల్లీ పోలీసుల నోటీసులు
- దురుద్దేశంతోనే ఫేక్ వీడియోల వ్యాప్తి
- మే 1న విచారణకు రావాలని ఆదేశం
- నలుగురు కాంగ్రెస్ నేతలకూ తాఖీదులు
- గాంధీభవన్‌కు వచ్చి సమన్లు అందజేత › 6
- సోషల్ మీడియా సంస్థలకూ పోలీసుల లేఖ
- ఇవే ఆరోపణలపై అస్సాం కాంగ్రెస్ నేత అరెస్టు





